


# నవభూమి

జిల్లా అనుబంధం

28 మే,2025 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకముగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2వ తేదీన 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుక నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం జిఎం (వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ ప్రధాన వేడుకల వేదిక, ఇతర ఏర్పాట్ల గురించి జిఎం(వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్ కుమార్ జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిధులకు, సింగరేణీయులకు, వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, సీనియర్ పిఓ టి.శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ■ కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి లో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు,తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, ఫైలేరియా,మెదడు వాపు,డెంగీ, చికెన్ గున్యా,టైఫాయిడ్, డయేరియా,అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని,నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత దృశ్య సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి డ్రైన్ ను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు,కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే,చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. అన్ని ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కిట్లు,మందులు అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని పాఠశాలలో విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి,నిర్వహించిన పరీక్షల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలి. అశ్వస్తకు గురి అయిన విద్యార్థులకు తగిన వైద్యం అందించాలి. వసతి గృహాలలో కిచెన్ షెడ్ లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు. ఎక్కడైతే నీరు నిల్వలు ఉంటాయో అక్కడ ఇంకుడు గుంతలు నిర్మాణాలు, అజోళ్ల పెంపకం చేపట్టాలి. ఈ కార్యక్రమంలో టీడీ ట్రైబల్ వెలఫైర్ మణెమ్మ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డీసీ హెచ్ ఓ రవిబాబు, జిల్లా విద్య శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మిషన్ భగీదరా ఈఈ లు తిరుమలేష్, నళిని, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ అస్తమయం

8

## రెండు రోజుల పర్యటన నిమిత్తం

### ■ నేడు జిల్లాకు మంత్రి సీతక్క



**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనుసరి అనసూయ సీతక్క రెండు రోజుల జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం కొత్తగూడెం వస్తున్నారు. ఆమె బుధవారం ఉదయం 11గంటలకు ములుగు లో బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా గం.2.45 కు కొత్తగూడెం కలెక్టరేట్ చేరుకుంటారు. పూర్వ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో,మిషన్ భగీరథ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో 3 గంటల నుండి 6 గంటలకు వరకు సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 6.20కు సింగరేణి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. రాత్రి ఇక్కడే బస చేస్తారు. 29 గురువారం ఉదయం సింగరేణి గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి క్లబ్ హౌస్ కు చేరుకుంటారు. అక్కడ ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభిస్తారు. యునిసెఫ్ అభివృద్ధి చేసిన ఐ ఈ సి మెటీరియల్ ఆవిష్కరిస్తారు. 12 గంటలకు ఇక్కడినుండి బయకుదేరి పాల్వంచ మండలం కిన్నెరసానికి చేరుకుంటారు. 12.30 తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా బునియాది కార్యకర్త సమ్మేళనంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు కిన్నెరసాని నుండి బయలుదేరి రోడ్డుమార్గం ద్వారా ములుగుకు రాత్రి 7 గంటలకు చేరుకుంటారు.

## భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

### ■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ■ భవిత కేంద్రాల నిర్వహణ, బడి బాట లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 27:** జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 8 భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లోపు 8 భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయ పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రానికి కావాల్సిన పరికరాలు సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి, రవాణా సౌకర్యానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో బడి బాట కార్యక్రమం పకడ్బందీగా కార్యాచరణ చేయాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనపై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు.





రీపెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడి బాట కార్యక్రమానికి ముందే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రుచి శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది, పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, సీఎంఓ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన రక్త పరీక్షలు - రోగులకు తప్పని తిప్పలు




**రుద్రంపూర్ మే 27 నవభూమి:** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌ను ప్రారంభించింది. ఈ కేంద్రాల్లో రక్త, మూత్ర, థైరాయిడ్, లివర్, కిడ్నీ, హార్మోన్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, అల్ట్రాసౌండ్, మామోగ్రామ్ వంటి 134 రకాల పరీక్షలు నిర్వహించేవారు. వేలకు వేలు పెట్టి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత రక్త పరీక్షలను నిర్వహించేవారు. కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు నిలిచిపోవడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

## టీటీడీపీకి పూర్వ వైభవం తథ్యం



**గుండాల మే 27 నవభూమి:** తెలంగాణ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తథ్యమని తెలుగుదేశం పార్టీ గుండాల మండల కమిటీ నాయకుడు పేర్కొన్నారు. మంగళవారం వారు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతీ ఎటా నిర్వహించే పార్టీ మహానాడు కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కడప జిల్లాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన పార్టీ టిడిపి అని ఎన్నో సంస్కరణలు అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్ల లా ముందుకు తీసుకుపోవడం వల్ల సమాజంలో విప్లవాత్మక మార్పులను తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిందని నాడు కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిందని రేపు తెలంగాణ లో ఏర్పడబోయే ప్రభుత్వంలోనూ తెలుగుదేశం పార్టీ కింగ్ మేకర్ పాత్రను పోషిస్తుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో టిడిపి చేసిన అభివృద్ధి ప్రతి పల్లెలో ఉందని ప్రతి పల్లెలో చెక్కు చెదరని ఓటు బ్యాంకూ ఉందని రాబోయే రోజుల్లో టిడిపికి పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు, మండల కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, సీనియర్ నాయకులు వాగబోయిన పుల్లయ్య ఎస్టి సెల్ ముల్కం మల్లయ్య, ముల్కం రామకృష్ణ, వాగబోయిన ఉశార్, బీసీ సెల్ నాయకులు చీకటి యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**రామకృష్ణాపూర్-నవభూమి:**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ అన్నారు.ఫారెస్ట్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా, అక్రమంగా తన పొలం చుట్టూ కంచే వేసి దానికి విద్యుత్ తీగల అమర్చగా, మేతమేస్తూ అటుగా వెళ్లిన సుమారు 13 గెదలు నర్సయ్య అమర్చిన తీగల వలన విద్యుత్ ఘాతానికి గురై ఇటీవల చనిపోయాయి.గెదల యజమానులు దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తు పై సమగ్ర విచారణ చేపట్టిన అనంతరం నిందితుడైన గుగ్గిళ్ళ నర్సయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ భూమి యజమానులు గానీ వ్యవసాయం చేసే రైతులు గాని సంబంధిత శాఖల అనుమతి లేకుండా చట్ట వ్యతిరేకంగా, అక్రమంగా పొలాల చుట్టూ లేదా తమ భూముల చుట్టూ విద్యుత్ తీగలు

## జూన్ 2న దేవాలయంలో టెండర్ -కం- బహిరంగ వేలం



**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో జూన్ 2న సోమవారం ఉదయం 11 గంటల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాల్ లీజు హక్కులకై ఆన్ లైన్ లో వెబ్ సైట్ నందు లేదా దేవస్థాన కార్యాలయంలో తేది 23-05-2025 నుండి ది.02-06-2025 వరకు రూ.2000లు చెల్లించి టెండర్ దాఖలు చేసుకోవాలన్నారు. కొత్త కాంప్లెక్స్ లోని షాపులను మూడు సంవత్సరాల కాల పరిమితికి, పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ -02, 04, తలనీలాల ప్రోగు చేసుకొను, చీరలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు పూలు, పూలదండలు అమ్ముకొనుటకు, ఫోటోలు తీసుకొను హక్కు 11 నెలల కాల పరిమితికి లీజులు, లైసెన్స్ హక్కులు పొందాలని, దేవస్థానం తరపున పోగుచేసిన చీరల అమ్మకము, పాత షాప్ నెంబర్- %శీ%1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు, శ్రీ శివాలయములోని లోని కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు తేదీ 03-06-2025 నుండి ది.19-10-2025 వరకు కాల పరిమితి కి షీల్డ్ టెండర్- కం- బహిరంగ వేలం నిర్వహించనున్నారు. జూన్ 2న ఉదయం10 గంటలకు వరకు రూ.200లు చెల్లించి షెడ్యూల్ పొందాలన్నారు. ఉదయం 10:30 గంటలకు షెడ్యూల్ నందు చూపబడిన విధంగా ధరవత్తు డి.డి జతపరచి టెండర్ వేసి ఈ క్రింది విధముగా బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.



1) ఏసీ ఫంక్షన్ హాల్ లీజు హక్కు ( హాల్ ఒక్కంటికి ) రూ. 5,00,000 లు.
2) షాప్ నెంబర్ - 2 పాత కాంప్లెక్స్ రూ.1,00,000 లు.
3) షాప్ నెంబర్ -4 పాత కాంప్లెక్స్ రూ. 50,000 లు.
4) కొత్త కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ - 1,2,4( ఒక్కంటికి ) రూ.50,000 లు.
5) తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు రూ. 2,00,000 లు.
6) చీరలు ప్రోగు చేసుకొనే హక్కు రూ.2,00,000 లు.
7) ఆలయ ప్రాంగణంలో పూలదండలు అమ్ముకునే హక్కు రూ. 20,000 లు.
8) ఫోటోలు తీసుకునే హక్కు రూ. 20,000 లు.
9) పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ -1 లోని బొమ్మలు, బల్లలు,ఇతర వస్తువులు రూ. 20,000 లు.
10) దేవస్థానం తరపున ప్రోగు చేసిన చీరలు అమ్మకం రూ. 20,000 లు.
11) శ్రీ శివాలయం లోని కొబ్బరి చిప్పలు పోగు చేసుకును హక్కు రూ. 1,00,000 లు.

పూర్తి వివరాలకు దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీకుమారి సంప్రదించగలరు.

## ఇర్ప వంశం వారి ఇలవేల్పు శిర్రాజు బాలరాజు జాతర ఆహ్వానం

**గుండాల మే 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఇరుప ఇలవేల్పుల జాతర జూన్ 8 నుండి 11 వరకు జరుగుతుంది. ఈ జాతరను ఇర్ప వంశం వాళ్లు జయప్రదం చేయాలని గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో ఇర్ప వంశం కు చెందిన గ్రామ పెద్దమనిషి ఇర్ప భూమయ్య పటేల్, ఇర్ప రాజేంద్రప్రసాద్, పూజారి ఇరుప కృష్ణ తో పాటుగా ఇర్ప వంశమునకు చెందిన వారు పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన ఆదివాసులు నేటి ఆచార సంప్రదాయాలకు కొలమానంగా, నీతి నిబద్ధత నియమాలను పాటిస్తూ అన్యాయాలకు దూరంగా న్యాయాలకు దగ్గరగా జీవిస్తున్న ఈ సమాజంలో గుర్తింపు పొందినటువంటి ప్రత్యేకమైన స్థానం ఆదివాసీలకే అరుదు. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో జరుగు శిర్రాజు జాతరను జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సిర్రాజు మహా జాతర కార్యక్రమాలు 8 జూన్ 2025న ఇర్ప వంశమునకు చెందిన వారు ఒక్క పొద్దున ఉంటారు. 9న ఇరుప వంశమునకు చెందిన వారు గుడి వద్దకు చేరుకుంటారు ఎదుర్కోవడం జరుగుతుంది రాత్రి చిన్న పండగ ఉంటుంది
10న ఇరప వంశమునకు చెందిన పూర్వ చరిత్ర ఉంటుంది, పెద్ద పండగ జరుగుతుంది.దీ11న మొక్కుబడులు చెల్లించుట జరుగుతుంది. గంగ స్నానం



ఉంటుంది సాయంత్రం ఇలవేల్పుల ను వాన ప్రవేశం గుహకు పంపడం జరుగుతుంది. దీనితో జాతర కార్యక్రమాలు ముగుస్తాయి. కావున ఏర్ప వంశము నాకు చెందిన కుటుంబాలు వ్యక్తులు ఆయా ప్రాంతాలలోని కుటుంబీకులు ఈ జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి ఇర్ప వంశమునకు చెందిన ఇర్ప రమేష్, ఇర్ప మాధవరావు, భాస్కర్, అజిత్, కార్తీక్, ధోని, ఇర్ప వినోద, సాగర్, రాజేష్ పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్




**ఖమ్మం నవభూమి మే 27:** ఖమ్మం నగరంలో కమాన్ బజార్లో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కరణం పరిణితి, రాష్ట్ర నాయకులు బాదంపూడి ప్రవీణ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఖమ్మం కన్వీనర్, మారుతి వీరభద్ర ప్రసాద్, ఖమ్మం జిల్లా కన్వీనర్ మందా సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర కన్వీనర్ కరణం పరిణీతి మాట్లాడుతూ దేశానికి బలమైన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంముందుకు పయనిస్తున్నదని దేశంలో వివిధ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి ఎన్నికలు జరగడం వల్ల కొన్ని కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. సంవత్సరంలో 365 రోజులలో, 165 రోజులు ఎన్నికల కోడ్ పేరుతో ప్రభుత్వ పనులకు అంతరాయం కలుగుతుందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో తరచుగా ఎన్నికలు రావడం వలన, ప్రజాధనం వేల కోట్ల ధనం వృధా అవుతుందని, ప్రభుత్వ పథకాలు కూడా ఎన్నికల కోడ్ తో ప్రజలకు అందుకోలేకపోతున్నారన్నారు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వన్ నేషన్, వన్ ఎలక్షన్ మనమందరం సహకరించాలని ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్ మందా సరస్వతి మాట్లాడుతూ కాశ్మీరులో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత, భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పారని, దేశ సమగ్రత భూ సమైక్యతకు మోడీకి మనమందరం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశానికి ఎంతో అవసరమని గత పాలకులు చేసిన చట్టాల వల్ల, కొన్ని కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందని చెప్పారు. ప్రధాని మోడీ తీసుకువచ్చిన ఈ చట్టం దేశ అభివృద్ధికి తోడుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ తుమ్మ శివ, మహిళా నాయకురాలు, స్వర్ణ, నీలిమా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అకాలమరణం పట్ల జలగం తీవ్ర దిగ్భ్రాంతి


కీ.శే. మదన్ లాల్

**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** ప్రజా నాయకుడిగా, ఎమ్మెల్యేగా వైరా నియోజకవర్గ ప్రజలకు విశేష సేవలందించిన మదన్ లాల్ మరణం, గిరిజన, బడుగు, బలహీన వర్గ ప్రజలకు తీరని లోటని కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకటరావు అన్నారు. మదన్ లాల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేనిదని జలగం గుర్తు చేశారు. నిబద్ధత, నిజాయితీ గల నాయకుడిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మదన్ లాల్ కుటుంబ సభ్యులకు జలగం వెంకటరావు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మదన్ లాల్ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఈఈ సెల్ లో మంగళవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థ లోని ఎస్టి అధికారుల (ఈఈ సెల్) పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమములో ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, కార్పోరేట్ ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రామ్ బాబు, కమిటీ సభ్యులు కే.హాతిరామ్, డి.పంతులా, బి.రాంబాబు, పర్సనల్ మేనేజర్ వై.ప్రభాకర్ రావు, డివై.పిఎం లు బి.గట్టు స్వామి, కే.సంతోష్ , సీనియర్ పిఓ గౌస్ పాష, ఈఈ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.





## నేడు ఆలయంలో భూమి కౌలు బహిరంగ వేలం

**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాతపాల్వంచ లో వెలిసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం మధ్యాహ్నం (2:00)రెండు గంటల నుండి చింతలచెరువు ఆయకట్టు మాగాణి భూమి సర్వే నంబర్, 52, 69 వింబుమలె 2.30 ఎకరములు గల దానిని వర్షాకాలం పంట సేద్యం చేసుకొనుటకు భూమి కౌలు బహిరంగ వేలం ద్వారా నిర్వహించనున్నారు. ఆసక్తి గల రైతులు వేలంపాటలో పాల్గొనుటకు ముందుగా రూ. 5000 లు డిపాజిట్టుగా చెల్లించి తదుపరి పాటలు పాల్గొనాలని వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజిని కుమారి తెలిపారు.

## ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ

# ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

- రాష్ట్ర టిఎస్ టిడబ్ల్యూటియు సంఘం
- మంత్రి సీతక్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు వినతి పత్రం అందజేసిన నాయకులు



**పాల్వంచ టౌన్ మే 27 (ఆర్ వీ - నవభూమి ప్రతినిధి):** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పదోన్నతులు బదిలీలు చేపట్టాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టి .ఎస్ టి. డబ్ల్యూ. టి. యు.) రాష్ట్ర కార్యవర్గం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధన కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. సుమారు 5300 మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల్లో దూర, పర్వత, అడవి ప్రాంతాలలో పనిచేస్తూ సుమారు 1,26,000 మంది గిరిజన విద్యార్థులకు విద్యను అందిస్తూ సేవలందిస్తున్నారు. ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థిక భారం లేకుండా పరిష్కరించ దగిన సమస్య లేనని,గిరిజన విద్యను పర్యవేక్షించడానికి విద్యాధికారి పోస్టులు లేవని,ప్రస్తుత తొమ్మిది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2 పోస్టులను నాలుగు జిల్లాల గిరిజన విద్యాధికారులు డీటీ యీ ఓ ఐదు డిప్యూటీ గిరిజన విద్యాధికారులు (డ్యూటీ .ఈఓ) గా నియమించాలని, ప్రస్తుతం 20 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను 20 గిరిజన మండల విద్యాధికారిగా నియామకం చేపట్టాలని కోరారు. ప్రస్తుత ఉపాధ్యాయులకు ఉన్నత పోస్టులలో పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వగిరిజన ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ లను సవరించాలన్నారు. పండితులు, పిఇటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాగా అభివృద్ధి చేయాలి ప్రభుత్వ పాఠశాలల విధంగా భద్రాచలం గిరిజన బి ఇ డి కళాశాలకు అనుమతించిన పోస్టులు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని, గిరిజనఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్, లెక్చరర్ గా పదోన్నతులు వచ్చేలా మార్గం కల్పించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోప్రీ-ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రధానోపాధ్యాయుల గ్రేడ్-2 పోస్టులను ప్రిన్సిపల్‌గా, డి టి యి ఓ గా గుర్తించాలని తెలిపారు. గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై గత నలబ్భై ఏళ్లుగా కృషిచేస్తున్న తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం టి. ఎస్. టి. డబ్ల్యు టి. యు. యూనియన్‌ను గుర్తింపు సంఘంగా గుర్తించాలని కోరారు. ప్రస్తుతం 15 పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను గిరిజన క్రీడల అధికారులు గా అభివృద్ధి పరచాలన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక భారం కలిగే సమస్యలు, గత( 15 ) పదిహేను సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ సి ఆర్ టి లను రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులరైజేషన్ అయ్యే వరకు కనీస జీత శ్రేణి ( ఎం టి ఎస్ ) వర్తింప చేయాలని,ఉన్నతీకరించిన గిరిజన సంక్షేమ శాఖా ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను మంజూరు మంజూరు చేయాలని కోరారు. ఉట్నూర్ ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన బి ఇ డి కాలేజీ లో ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను మంజూరు చేయాలని, భద్రాచలం గిరిజన డిఇడి కాలేజీ లో ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులను మంజూరు చేయాలని, భద్రాచలం గిరిజన బిఇడి కాలేజీలో రెండవ సంవత్సరం విభాగానికి లెక్చరర్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ బోయినపల్లిలో గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమి కి ప్రత్యేక భవనం నిర్మించి, వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బాలికలు బోయినపల్లి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బాలురు బోయిన్‌నపల్లి హైదరాబాద్ ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఏడు గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్‌కి తగిన నిధులను కేటాయించి, మంచి క్రీడా శిక్షణను అందించాలన్నారు.ప్రస్తుత 22 అవుట్‌సోర్సింగ్ స్పోర్ట్స్ కోచ్ ల వేతనాలు ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ ద్వారా 300, 302 హెచ్ ఆర్ హెడ్స్ ద్వారా చెల్లించాలన్నారు. అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలకు డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్ లు, ప్రాథమిక పాఠశాలలకు ట్యాబ్‌లు, కంప్యూటర్లు సరఫరా చేయాలన్నారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల. ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ టేబుల్స్, కుర్చీలు బెంచీలు, హాస్టల్ బోర్డర్లకు మంచాలు ఇవ్వాలన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలకు అవుట్‌సోర్సింగ్ శానిటరీ వర్కర్లను నియమించాలని, విద్యా శాఖలో ప్రభుత్వం లోకల్ బాడీ పాఠశాలలకు ఇప్పటికే నియమించారన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి, ఈ అంశాలపై తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయాలన్నీ రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోట్ చేసుకొని అతి త్వరలో టి.ఎస్. టి.డబ్ల్యూ.టి.యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం ఏర్పాటు చేస్తానని గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ కి టీ ఎస్ టి డబ్ల్యూ టి యు సంఘం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం నాయకులు మంత్రివర్యులకు, ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిని టీఎస్ టి డబ్ల్యూ టి యు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి. వి రావు, జి.రాములు, గౌరవాధ్యక్షులు అశోక్ కుమార్, అసోసియేషన్ కార్యదర్శులు బయ్యన్న రాష్ట్ర కౌన్సిలర్లు మడావి లక్ష్మణ్, బి.వి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందిస్తూ వారిలో సామాజిక చైతన్యం కల్పించాలి

### డిఈఓ వెంకటేశ్వరచారి, డీఎస్పీ సతీష్ కుమార్

**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయులందరూ విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందిస్తూ, మరోవైపు వారిలో సామాజిక చైతన్యం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ లు ఉపాధ్యాయులనువారు కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచ లో జరుగుతున్న బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుల రెండవ స్పెషల్ ఐదు రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొని వారు మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించుకొని బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని వారు సూచించారు. పోక్స్, మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి, పాల్వంచ డిఎస్పీ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ పద్మలత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు కవిరత్న సురేష్ బాబు తోటమల్ల, డి ఆర్ పి లు ప్రకాష్, పరమయ్య, జయ బాబు, కమలాకర్ లతోపాటు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.







## ఘనంగా యోగా సంబరాలు



**పెనుబల్లి, నవభూమి, మే 27:** పెనుబల్లి మండలం లో అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు హెూమియోపతి వైద్యులు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పి. హెచ్. సి లంకాసాగర్, ఏ ఏ ఎం ఆరోగ్యకేంద్రం, వి ఎం బంజర్ గ్రామపంచాయతీ వద్ద యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యోగా వల్ల ఆరోగ్యం తో పాటు మనిషి ఎంతో ఉల్లాసంగా ఉంటారని, సారీరకంగా, మానసికంగా దృడం గా ఉంటారని వివరించారు. నిత్యం యోగా ఆసనాలు వేయడం వల్ల అనేక రోగాలు దూరం అవుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి లంకాసాగర్ ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరావు, సిబ్బంది అలేఖ్య, బేగం రాణి, పంచాయతీ కార్యదర్శి శిరీష, యోగ శిక్షకులు రామకృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లుగా నిలవాలి

■ పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్

**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో పాల్వంచ పట్టణ ,శ్రీనివాస కాలనీ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా సబ్ జానియర్ డే మరియు నైట్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్ ను పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను పరుగుపందెం పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయిలో చాంపియన్లుగా నిలవాలని ,చిన్న వయస్సు నుండి పిల్లలను క్రీడల పట్ల తల్లిదండ్రులు ప్రోత్సహాన్ని అందించటం అభినందనీయమని, క్రీడా స్ఫూర్తితో ఛాంపియన్ల గా నిలవాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపు పొందిన విజేతలకు జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధారెడ్డి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లను బహుకరిస్తూ, జిల్లా క్రీడాకారులకు గ్రౌండ్స్, క్రీడాపరికరాల ప్రోత్సకాలు అందించటానికి





తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా అథ్లెటిక్స్, అంతర్జాతీయ, జాతీయ స్థాయి పథకాలు సాధించటం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు గుర్తింపు వస్తుందన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి యుగంధరెడ్డి మాట్లడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్ర రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు భద్రాద్రి జిల్లా కలెక్టరు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహిధర్ మాట్లాడుతూ ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది క్రీడాకారులు హాజరయ్యారని, క్రీడాకారుల నుండి 25 మంది అథ్లెటిక్స్ కు ఎంపిక కాబడిన క్రీడాకారులు జూన్ 1 వతేది హైదరాబాద్ లో జరగబోవు రాష్ట్ర సబ్ జానియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు పంపిస్తామని తెలిపారు. ఈ ఎంపికలు జిల్లా అథ్లెటిక్ కోచ్ లు పి. నాగేందర్, మల్లికార్జున్, నాగరాజు, జన్ను గిరి ప్రసాద్, అక్బరు, ఎర్రయ్య లు నిర్వహించారు.





## పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ: ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం

- ■ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి
- ■ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి
- ■ పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ
- ■ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- ■ సీపీఐ దంతలబోర శాఖా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక







**పాల్వంచ టౌన్ మే 27 నవభూమి ప్రతినిధి:** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. మంగళవారం పాల్వంచ మండల పరిధిలో దంతలబోర గ్రామంలో సీపీఐ శాఖమహాసభ ఎల్లంకి శివరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధిగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, సిపిఐ పార్టీ పటిష్ఠత కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, ఎల్లంకి శివరావు, పోలుబోయిన వెంకటేశ్వర్లు, మందపాటి సత్యనారాయణ రాజు, ముదిశెట్టి నారాయణ, పోలు బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా పోలుబోయిన వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా అంచ శ్రీనివాసరావు,ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శిగా పోలుబోయిన నాగరాజు, ఏఐవైఎఫ్ అధ్యక్షులుగా కళ్యాణ్ రామ్ తదితరులను ఎన్నుకున్నారు.

## కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించండి

### మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్



**అశ్వారావుపేట టౌన్ మే 27 నవభూమి:** మాజీ మంత్రివర్యులు మరియు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు క్యాంప్ కార్యాలయం పై కొంతమంది గుండాల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, కేటీఆర్ పోరాటం లగచర్ల నుంచి మొదలు పెడితే మొన్న జరిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగిందని సెంట్రల్ ఎంపవర్ కమిటీ స్పష్టంగా నివేది యంగ్ ఇండియా నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును చార్జిషీట్లో ఈడి చేర్చడం, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి ఎక్కిన ఈ నాయకులను అడుగడుగునా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయుకుడు కేటీఆర్ ని చూసి తట్టుకోలేక, ఓర్వలేక ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని గత్యంతరం లేక, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కార్యాలయాలపై దాడి చేస్తున్నారు, ఈ దాడి లో అనేక మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గాయపడినారు , ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను మేధావి వర్గం ప్రజలు ఆలోచించాలి. మీ దొంగ హామీలు నెరవేర్చే వరకు ,మా నాయకుడు కేటీఆర్ అడుగడుగునా మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటారు, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుకుంటున్నాను అని విఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్ తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాస పథకం కింద అర్హులైన ఫోటోగ్రాఫర్స్‌కు రుణ సదుపాయం కల్పించాలి



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 27:** ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాస పథకం క్రింద అర్హులైన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు లోన్లు సదుపాయం కల్పించాలని ఖమ్మం రూరల్ మండల ఎంపి డివో కుమార్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఎంపిడివో సమస్యలు విని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న, ప్రధాన కార్యదర్శి తొర్రికొండ రవి, ఏ రామమూర్తి, బి సంగయ్య, మస్తాన్, అశోక్, నరేందర్, శేఖర్, మధు, రాము, శంకర్, గోపి, వేణు, మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

## బలమైన నాయకుడు,తెలంగాణ ఉద్యమ నాయకుడు కాశెట్టి

**జన్నారం, నవభూమి :-** రాజకీయంలో సవాళ్ళను స్వీకరించే వ్యక్తిత్వం. సాంప్రదాయాన్ని స్వీకరించే మనస్తత్వం, కష్టపడే తత్త్వం ఇతరులకు సహాయం చేసే మనసు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని విలువలు నిబద్ధతకు నిదర్శంగా నిలిచి బీసీ సామాజిక వర్గానికి వెన్నెముక లాగా సేవలు అందిస్తున్న మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బాధపెల్లి గ్రామం మాజీ సర్పంచ్ కాసెట్టి లక్ష్మణ్ లక్ష్మి ప్రస్తుతానికి ఆయన మండలంలోని ప్రజలందరికీ తెలిసిన వ్యక్తి గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పరిచారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ నాయకునిగా పోరాడారు రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనది నిరాడంబరానికి నిలువెత్తు నిదర్శనం విశ్వసనీయత మారు పేరుగా ప్రజలు ఆయనను అభిమానిస్తారు.

# మొరంపల్లి బంజర టు చైనా

- పుడమీ చిత్రంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంటున్న యువ దర్శకుడు సాయి కళ్యాణ్ నంద్యాల
- టాలెంట్ ఎవడు సొత్తు కాదు: సాయి కళ్యాణ్ నంద్యాల



**బూర్గంపాడు మే 27 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన నంద్యాల ఏడుకొండలు ప్రథమ కుమారుడు సాయి కళ్యాణ్ నంద్యాల ఒక యువ దర్శకుడు. సమాజం పర్యావరణ అంశాలపై కట్టుబాటు కలిగిన కథనాలతో, స్వతంత్ర చలనచిత్ర ప్రపంచంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆయన రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రం పుడమి ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ పురస్కారాలను సొంతం చేసుకుంది. పుడమి చిత్రం పర్యావరణ మరియు సమాజ సమస్యలపై ఒక శక్తివంతమైన చిత్రణను అందిస్తుంది. ఈ చిత్రం గౌరవాలకు మరియు ఎంపికలకు అర్హత పొందిన ముఖ్యమైన చలనచిత్ర ఉత్సవాలు: స్మాల్ రిగ్ అవార్డ్స్ (చైనా), గిఫ్ అవార్డ్స్ (గోవా 2024), ఇంటర్నేషనల్ ఇకలాజికల్ టీవీ ఫెస్టివల్ టు సర్వ్ అండ్ ప్రిజర్వ్ (రష్యా), దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ అవార్డ్స్ (ఎంపిక), వీడియో టేప్ ఫిల్మ్ ఫెస్టివల్, కాలర్ ఫిల్మ్ ఫెస్టివల్ (అమెరికా), డివైన్ ి.ల్మ్ ఫెస్టివల్ విన్నర్ (2024), బ్రిలియన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ (2024), ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ( 2025 విన్నర్), రూబీ యాంగ్ (రూబీ యాంగ్ / %-% ఆస్కార్ విజేత, డాక్యుమెంటరీ దర్శకురాలు (షెంజెన్ సిటీ చైనా) దాదాపు 120 కంట్రీస్ 55 లాంగ్వేజ్ నుంచి 4000 ప్లస్ ఫిల్మ్స్ ను స్మాల్ రిగ్ అవార్డ్ లకు పంపిస్తే ఇండియా నుంచి పుడమి చిత్రాన్ని ఎంపిక చేయడం విశేషం. ఇలా మరి కొన్ని నేషనల్ అవార్డు లు కూడా నామినేట్ కావడం. స్వతంత్రంగా ఈ చిత్రాన్ని నిర్మించడం అనేక సవాళ్లతో కూడి ఉన్నా, తన కృషి, నిబద్ధత దృఢ సంకల్పంతో సాయి కళ్యాణ్ నంద్యాల ఈ విజయాలను సాధించారు. పుడమి చిత్రాన్ని నిర్మించటానికి ముందుకు వచ్చిన ఆర్వీ సినిమాస్ ( యూ స్ ఏ) ఆర్ వి రెడ్డి, శ్రీనివాస్ రామిరెడ్డి ఈ కథ చెప్పగానే వెంటనే ఒప్పుకొని చిత్రం గా నిర్మించడం జరిగింది.




సాంకేతిక పరిమితుల మధ్య ఆయన చూపించిన విజన్ క్రియేటివిటీ అభినందనీయం. సాయి కళ్యాణ్ నంద్యాల వంటి యువ దర్శకులు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తున్నారు. ఆయన సినిమాలు కేవలం వినోదం కలిగించడమే కాదు, మానవ సంబంధాలపై పర్యావరణ అంశాలపై మనల్ని ఆలోచింపజేస్తాయి.

అంతర్జాతీయ సినిమాల్లో ఆయనకు మంచి భవిష్యత్తు ఉంది. అందరి ప్రేమానురాగాలు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని సమాజానికి మంచి పేరు తెచ్చే సినిమాలు తీయాలని సాయి కళ్యాణ్ నంద్యాల అన్నారు

# మావో మృతదేహాలను అప్పగించని పాలకులు

- సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించాలి
- మీడియా సమావేశంలో వామపక్ష, హక్కుల సంఘాల నేతలు

**ఖమ్మం, నవభూమి మే 27:** మావోయిస్టు మృతదేహాలను చూసి పాలకులు భయపడుతున్నారని అందుకే నంబాల కేశవరావు -సహా ఎనిమిది మంది మృతదేహాలను అప్పగించలేదని వామపక్ష, ప్రజా హక్కుల సంఘాల నేతలు ఆరోపించారు. శత్రు దేశాల సైనికులు యుద్ధంలో మరణిస్తే మృతదేహాలను స్వదేశానికి అప్పగిస్తారని కానీ మావోయిస్టు మృతదేహాలను అప్పగించకుండా ప్రభుత్వం కిరాతకంగా వ్యవహరించిందని తెలిపారు. మంగళవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వామపక్ష ప్రజా హక్కుల సంఘాల నేతలు మాట్లాడుతూ ఛత్తీస్ ఘఢ్ ప్రభుత్వం న్యాయస్థానానికి ఇచ్చిన హామీని సైతం నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. సజీవంగా పట్టుకుని అతి దగ్గర నుంచి కాల్చి చంపారని అందుకే మృతదేహాలను అప్పగించలేదని వారు తెలిపారు. దశాబ్దాల పాటు ప్రజల పక్షాన పోరాడిన వారి మృతదేహాల ముందు తప్పతాగి నాట్యం చేస్తున్నారని ఇదెక్కడి మానవత్వం అని ప్రశ్నించారు. కేంద్ర హోంమంత్రి, ఛత్తీస్ ఘఢ్ హోంమంత్రి నారాయణపూర్ ఎసిపిపై కేసులు నమోదు చేసి విచారణ జరిపి రాజ్యాంగ బద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని పాలకులే ఉల్లంఘిస్తున్నారని వారు తెలిపారు. ఒక సైనిక అధికారి ఫోన్




చేస్తే రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగిందని స్వదేశంలో ప్రజల కోసం పోరాడుతున్న వారు శాంతి చర్చలకు సిద్ధమంటే ఎందుకు స్పందించరని వారు ప్రశ్నించారు. -ఆదివాసీల మనుగడ పైన సుప్రీం కోర్టు స్పందించాలని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో శాంతి సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఎన్డి నాయకులు లక్ష్మి నారాయణ, సిసిఏ బాధ్యులు కాకి భాస్కర్, ఐవి రమణారావు, రవిమారుత్, విజయ్, చిర్రా రవి, వివిధ పక్షాల నేతలు ఎస్కె జానిమియా, యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, మాదినేని రమేష్, వై. విక్రం, ఝాన్సీ, ఎస్ కె ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం జర్నలిస్టులకు అండగా నిలుద్దాం

- మీడియా ప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పిడియస్‌యూ నాయకులు మునిగల శివ

**భద్రాచలం మే 27 నవభూమి ప్రతినిధి:** సమాజంలో అసమానతలను అన్యాలను ప్రశ్నించే బొంతకల్లు పెన్నుతో ప్రశ్నిస్తూ ఉన్నవారిని కేసుల పెట్టి ఇబ్బందులు పెడితే సహించేది లేదు. భద్రాచలం పట్టణంలో అనేక రకాల అక్రమాలపైన ప్రశ్నిస్తున్న జర్నలిస్టు సోదరులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పైన కేసులు పెట్టటం బాధాకరం. చట్ట విరుద్ధంగా చేపట్టే కార్యక్రమాలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడం జర్నలిజాన్ని అవమానించడం అవుతుంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరించి వాస్తవాలను వెలికి తీసి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ హితం కోరే మీడియాపై ఆంక్షలు



విధించడం అవివేకం.భద్రాచల పట్టణంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కార్యక్రమానికి పి డి ఎస్ యూ పూర్తి మద్దతు ఉంటుంది. భద్రాచలం జర్నలిస్టుల రక్షణ కోసం, హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం పి డి ఎస్ యూ జర్నలిస్టు మిత్రులకు అండగా ఉంటుందని తెలియజేస్తున్నాము అని అన్నారు.

భద్రాచలం జర్నలిస్ట్ ఐక్య కార్యాచరణ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు

## ఖమ్మం రూరల్‌లో స్టూడియోల బంద్ విజయవంతం



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 27:** ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో అన్ని ఫోటో స్టూడియోలను బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ వృత్తిలో ఎదురవుతున్న సమస్యలను ప్రజలకు తెలియజేయడం, వృత్తిలో విలువను కాపాడుకోవడం, అలాగే ఎన్నో సంవత్సరాలుగా మారని స్టూడియో రేట్లకు సవరణ కోరడానికై ఈ బంద్ నిర్వహించారు. ఇప్పటి పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా, స్టూడియో సేవల ధరలు మారకపోవడం వల్ల ఫోటోగ్రాఫర్‌లు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ అంశాన్ని కస్టమర్లు, ప్రభుత్వాధికారులు గమనించాలనే ఉద్దేశంతో బంద్‌కు పిలుపునిచ్చినట్టు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఫోటో గ్రఫీ వృత్తి పరిరక్షణకు, సమగ్ర రేట్ల పునర్నిర్ణయం కోసం వేసిన మొదటి అడుగని అన్నారు. జిల్లాలోని ఫోటో గ్రాఫర్లు అందరూ ఐక్యంగా ఉండటం శుభ పరిణామమన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న, ప్రధాన కార్యదర్శి తోరికొండ రవి, సీనియర్ నాయకులు ఎ. రామమూర్తి, బి సంగయ్య, మస్తాన్, గౌస్ సభ్యులు నరేందర్, శేఖర్, నాగరాజు, మధు, అశోక్, ప్రవీణ్, రాము, చరణ్, శంకర్, గోపి, వేణు, సంతు, సాయి, మహేష్ తదితర ఫోటోగ్రాఫర్లు ఉన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు తక్కువ ధరకు అందించాలి సీపీఎం



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 27:** పచ్చిరొట్ట విత్తనాలు తక్కువ ధరకు అందించాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు భూక్య నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులందరూ తమ భూముల్లో జీలుగు (పచ్చిరొట్ట) విత్తనాలు నాటి భూమి సారవంతంగా తయారయ్యేందుకు ప్రత్యేక చర్యలు చేపడతారని తెలిపారు. రైతుల అవసరాలను ప్రభుత్వం క్యాష్ చేసుకోవడం మంచిది కాదన్నారు. రైతుకు అవసరమయ్యే ప్రతిదీ అధిక ధరలకు విక్రయించడం దారుణమన్నారు. జీలుగు విత్తనాలను తక్కువ ధరకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన వేలాది మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవ్వలేదని, వ్యవసాయ శాఖ మంత్రి,,రెవిన్యూ శాఖ మంత్రి ఇద్దరు ఖమ్మం జిల్లా వారే కావటం, రైతులకు రుణమాఫీ కాకపోవడం దుర్మార్గమన్నారు. మంత్రులు స్పందించి రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏఈఓ వంశీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ లాల్ నెహ్రూ వర్ధంతి

హైదరాబాద్ నవభూమి ప్రతినిధిమే 27: భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

### ■ కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి-పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 వ తారీకు నుండి 13వ తారీకు వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో 1367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించడం కోసం కోసం 5 గురు చీఫ్ సూపర్ ఇండెంట్లు, 5 గురు డిపార్ట్ మెంటల్ అధికారులు, 2 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 5 సిట్టింగ్ స్క్వాడ్స్, 50 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. విద్యార్థులకు అన్ని సెంటర్స్‌లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మెడికల్ సౌకర్యాలు అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు




ముందురోజే తమ పరీక్షా కేంద్రాన్ని గుర్తించాలని, పరీక్ష జరిగే రోజు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి వెదన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. యం. వెంకటేశ్వరచారి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్, పోస్టల్, మున్సిపల్ పంచాయతీ శాఖ,అధికారులు పాల్గొన్నారు.

# 2 రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

### ■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** రెండు రోజుల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఇంకుడు గుంతల నిర్మాణం, బయోచార్ ఎరువుల తయారీ పై రైతులకు అవగాహన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో 50,000 నుండి నాలుగు లక్షల రుణ సహాయం వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలతో అర్హుల జాబితా రూపొందించాలన్నారు. రానున్న రెండు రోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి త్వరితగతిన అర్హుల జాబితా రూపొందించాలన్నారు. ఇంకా ఎక్కడైతే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన మిగిలి ఉన్నాయో వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జల్ సంచాయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇంకా ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఒక్క చుక్క వర్షపు నీరు కూడా వృధాగా పోకుండా ఒడిసిపట్టే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టాలన్నారు.దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు.నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత చుట్టూ జూన్ నెలలో ప్లాంటేషన్ చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతలు చెట్టు గానుగ, మందారం వంటి మొక్కలను విస్తృతంగా నాటాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రైతులకు బయోచార్ తయారీ, ఉపయోగాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. బయో చార్ తయారీ కోసం గుంత త్రవ్వి దానిలో చెక్క,ఆకులు వంటివి కాల్చడం ద్వారా మంచి నాణ్యమైన బొగ్గు భవిస్తుందని వాటిని ఆవు మూత్రం,పేడలో రెండు నెలలపాటు ఉంచితే మంచి ఎరువు తయారవుతుందని దీని ద్వారా భూమి సారవంతం అవ్వడమే కాకుండా ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. మండల,పంచాయతీ అధికారులు తమ పరిధిలోని ఓపెన్ ప్లాట్లలో ఉన్న చెట్లు తొలగించి జామాయిల్ మొక్కలు నాటాలి అన్నారు. దీని ద్వారా, మరుగు, పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తగ్గుతుందన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉన్న పడిపోయిన చెట్లను ఉపయోగించి బయోచార్ పద్ధతి ద్వారా ఎరువులు తయారు చేస్తే రైతులు వారి వద్దకే వచ్చి నిర్ణీత రుసుం చెల్లించి ఎరువు ను కొనుగోలు చేస్తారని దీని ద్వారా అందరికీ ఉపయోగం చేకూరుతుందన్నారు.

# గిరిజన మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ

### ■ మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా

**కొత్తగూడెం మే 27 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో పీసా యాక్ట్ ప్రకారం మహిళా సమాఖ్యల ద్వారా ఇసుక ర్యాంపుల ఏర్పాటు నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని మైనింగ్ శాఖ ఎండి భవిష్య మిశ్రా అన్నారు. మంగళవారం ఐడిఓసిలో గిరిజన సమైక్యల ద్వారా ఇసుక ర్యాపుల ఏర్పాటు, నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐ టిడిఏ పి. ఓ రాహుల్, ములుగు ఐటీడీఏ పీవో చిత్ర మిశ్ర తో కలిసి టిజీ ఎం డి సి, ఐ టి డి ఏ, మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలో ఉన్నటువంటి ఇసుక ర్యాంపుల వివరాలు, ప్రస్తుతం ఇసుక రాంపుల నిర్వహణలో చేపడుతున్న పద్ధతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనింగ్ శాఖ ఎండికి వివరించారు.అనంతరం మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేపట్టడం ద్వారా గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి జీవ నోపాధి పెంపొందించుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. గిరిజన మహిళా సంఘాల ద్వారా ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఐటిడిఎ ద్వారా అవసరమైన వాహనాలు, యంత్ర పరికరాలు సమకూర్చడం జరుగుతుందన్నారు. దీని ద్వారా గిరిజన మహిళా సమాఖ్యలకు మూడు రెట్ల అధిక ఆదాయం సమకూర్తుందన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణకు ఏజెన్సీ ప్రాంతమైన గిరిజనులకు ఐటీడీఏ, మైనింగ్ శాఖ అధికారులు సరైన అవగాహన కల్పించాలన్నారు. ఏర్పాటు చేసే ప్రతి ఇసుక



రాంపులలో మహిళా సమాఖ్యలకు తోడ్పాటున అందించే విధంగా ఐటిడిఏ నుండి ఒక అధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8, ములుగు జిల్లాలో మూడు ఇసుక ర్యాంపులు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు వారాల్లో ఇసుక ర్యాంపులకు ఏర్పాటుకు ఉత్సాహవంతులైన మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించాలన్నారు. ముందుగా ప్రయోగాత్మకంగా ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఒక ఇసుక ర్యాంపును ప్రారంభించే విధంగా వారికి శిక్షణ అందించాలని సూచించారు. గిరిజన మహిళలు సమర్థవంతంగా ఇసుక ర్యాంపుల నిర్వహణ చేయడానికి అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు,భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రమాబాయ్ గొప్ప మానవతావాది

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ - మే 27:(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ బేద్కర్ సతీమణి రమాబాయ్ గారి 89 వ వర్ధంతి సందర్బంగా షాపూర్ నగర్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రామాబాయ్ ఓపిక వల్లే అంబేద్కర్ గహ చదువుకొని,ఈ దేశ ప్రజల కోసం అత్యున్నతమైన రాజ్యాంగం రాయగలిగారని,తన నలుగురి సంతానంలో 3చనిపోయినప్పటికి ఎంతో దుఃఖం ఉన్నప్పటికి అన్నింటిని దిగమించుకొని అంబేద్కర్ గారికి సహకరించరాని అలాంటి గొప్ప మానవత వాది జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు.ఈ సమావేశానికి మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథ్,రాములు, కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, నాగయ్య, కనకయ్య,విట్టల్,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



**కుత్బుల్లాపూర్ -మే 27:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఫస్ట్ ఎవెన్యూ కాలనీలో డ్రైనేజీ మంచి నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మధు గౌడ్,నాగేందర్ రెడ్డి,నాగేశ్వర్ రావు,రామ్ రెడ్డి,ధనుంజయ రావు,కె.కిషోర్,వి.భరత్,విజయ్ కుమార్,నర్సింగ్రావు,శ్రీనివాస్,అఫ్రెజ్,జలరాం దేవసి,హామీరా రామ్ దేవసి,దామోదర్,ఆనంద్ కుమార్,కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిని కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ సాతాల గోపాల్



**కుత్బుల్లాపూర్ - మే 27:(నవభూమి ప్రతినిధి )**ఆంధ్ర ప్రదేశ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. రాష్ట్ర అధికార ప్రతినిధి. ఆరే శ్యామల ని హైదరాబాద్. తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన. సాతాల గోపాల్ వైఎస్ఆర్సిపి నాయకులు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నాయకులు, తదితరులు కలిశారు.

# మాదక ద్రవ్యాలు,డ్రగ్స్,మద్యపానం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్‌కి యువత బానిసలు కాకండి

- చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు నినాదంతో మే 30 నుండి డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర
- యువ చైతన్య సైకిల్ యాత్ర కరపత్రాల ఆవిష్కరించిన చింతల రమేష్



**ఖమ్మం అర్బన్, నవభూమి మే 27:**సమాజంలో రోజురోజుకు విపరీతంగా వాడకంలోకి వచ్చిన మాదక ద్రవ్యాలు,డ్రగ్స్,మద్యపానం,ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కి యువత బానిసలు కాకూడదని, యువతను చైతన్యం చేసేందుకు"చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు" నినాదంతో మే 30 నుండి డి.వై.ఎఫ్.ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నామని యువతి, యువకులు,ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలని స్థానిక చిమ్మపూడి గ్రామం నందు డి.వై.ఎఫ్.ఐ సమావేశం నీర్వహించడం జరిగింది.అనంతరం యువ చైతన్య సైకిల్ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించడం జరిగి ది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పాల్గొని మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది.ఈ సర్వేలో ప్రధానంగా వచ్చిన సమస్య యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని డ్రగ్స్ గంజాయి మద్యం మాదక ద్రవ్యాలు లాంటివి ముఖ్యంగా జిల్లాలో పట్నాల్లో గ్రామాల్లో కూడా డ్రగ్స్ గంజాయి విస్తరిస్తుందని ఇది మహమ్మారిగా మారి యువత,విద్యార్థులను బానిసలుగా మారుస్తుందని ఈ మత్తులో 17 సంవత్సరాల వయస్సు నుండి 40 సంవత్సరాల వయసున్న వారు ఎక్కువగా ఉన్నారని ఈ మాదక ద్రవ్యాలు వాడటం వలన అనేక శరీరక మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చి చనిపోతు కుటుంబాలను విషాదంలో ము%శీ%చుతున్నారని ఆయన తెలిపారు.ఈ మాదక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ యువ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని,ఈ యాత్ర ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం లో మే 30న ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు.

ఈ సైకిల్ యాత్రలో యువతి, యువకుల,ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు దొంతు.గణేష్, జోనేబోయిన.నవీన్, గాడిచర్ల.కోటేష్,గోపి,షేక్.నఫీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌కి దారి(దరి)ఏది..? అర్జీదారుల వెతలకు అంతేది



**ఖమ్మం నవభూమి మే 27:**తెలంగాణ ప్రభుత్వం స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజల నుంచి వసూలు చేస్తున్న పీజుల చెల్లింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా అగమ్యగోచరంగా తయారయి ప్రజల భయాందోళనకు గందరగోళానికి కారణభూతమవుతోంది. ఉద్యోగులు, వ్యాపారులు, వివిధరంగాల ప్రజలు రూపాయి రూపాయి పొదుపు చేసుకొని గత ముప్పైనలభై ఏళ్ల క్రితం లీగల్ గా అన్ని సరిచూసుకొని కొనుక్కున్నప్పటికి తాజాగా ఈ ఎల్ ఆర్ స్ పోర్టల్ రన్ చేస్తున్న సిబ్బంది వేలాది అప్లికేషన్లను ఎఫ్టీఎల్/ప్రొహిబిషన్ పేరుతో పెండింగులో చూపించి లబ్ధిదారులు 25% శాతం రిబెటు కోల్పోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది. ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలంటే రైతులకు, స్థల యజమానులకు ప్రయివేటు వ్యక్తులకు మాత్రమే బాధ్యత ఉంటుందా...! ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం వారు మాత్రమే మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ కార్యాలయల చుట్టూ తిరిగి విసిగి వేసారెలా మరియు ప్రజలే రక్షణ కల్పించాలన్నట్టుగా ఈ పోర్టల్ నిబంధనలు ఉన్నాయి తప్ప రికార్డులను అనుసరించి అధికారులు ప్రభుత్వ స్థలాలు రక్షించుకొనే అవసరం లేనట్టుగా పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో ఒక ఖమ్మంను నమూనాగా తీసుకొంటే జిల్లా వ్యాప్తంగా లక్ష అప్లికేషన్లు రాగా ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సుమారు 40.వేల అప్లికేషన్లు రాగా అందులో దాదాపు నాలుగోవంతుకు పైగా 11.వేల అప్లికేషన్లు ముందుగానే నిషేధిత జాబితాలో చూపి పీజ్ సమాచారం ఇవ్వలేదు. మిగిలిన అప్లికేషన్లకు కూడా వేలాదిమందివి పీజు రాకముందు కొన్ని పీజు చెల్లించిన తదుపరి కొన్ని ప్రొహిబిషన్ లో చూపారు.ఇన్ని అభ్యంతరాలు ఇబ్బందుల మధ్య స్థల యజమానులు కార్యాలయాలకు చుట్టూ తిరిగినా ఆశించిన స్పందన కరువవడంతో రిబెట్ కోల్పోవడమే కాక ప్రభుత్వ ఆదాయానికి సైతం గండి పడుతోంది. ప్రొహిబిషన్ పేరుతో ప్రజల్ని ఎంత గందరగోళంకి ఇబ్బందులకి గురి చేస్తున్నారో ఒక చిన్న ఉదాహరణ ఖమ్మం నగరం వెలుగుమట్ల రెవిన్యూ లోని 142. సర్వే నంబరులో 22.ఎకరాలు ఉండగా అందులో కేవలం 21.కుంటలు మాత్రమే కెనాల్ కొరకు ప్రభుత్వం సేకరణ జరిపింది. కానీ మిగిలిన 21.19 ఎకరాల్లో ఉన్న సుమారు 250 స్థలాలను నిషేధిత (ప్రొహిబిషన్) జాబితాలోనే చూపారు.ముందు రోడ్ ఉండి మిగిలిన మూడు వైపులా ఇండ్లకు మున్సిపల్ అధికారులు పర్మిషన్లు ఇచ్చిన దగ్గర కూడా కొన్ని వేల అప్లికేషన్లునిషేధిత జాబితాలోకి చూపారు కొన్ని చోట్ల ఇంకొన్ని విచిత్రాలు జరిగాయి. ఒకే సర్వే నంబర్ లో కొన్ని స్థలాలు ప్రొహిబిషన్ లో పడగా పక్కపక్కనే మరికొన్ని పీజ్ జాబితాలోకి వచ్చాయి. అనేక అప్లికేషన్లు మున్సిపల్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి అన్ని ఎన్వోసీ లు తెచ్చుకున్నాక పోర్టల్ సాంకేతిక ఇబ్బందులంటూ మరల మొదటికి వస్తుంది. ఇన్ని వేలమంది యజమానుల స్తలాలు ప్రత్యక్షంగా పరిశీలించి పీజులు వేసేందుకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలలో సరిపడ సిబ్బంది లేరు.వేలాదిమంది స్థల యజమానులు క్రమబద్ధీకరణకు పీజులు చెల్లించాలని ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికే మూడుసార్లు 25% రిబెట్ కు అవకాశం కల్పించినప్పటికి మున్సిపల్ రెవిన్యూ ఇరిగేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి విసుగెత్తి పీజులు కట్టడానికి దారి,దరి దొరకక ప్రజలు హడలెత్తి పోయి చెల్లింపు జోలికి వెళ్లడం మానేస్తున్న పరిస్థితి. పోర్టల్ నిర్వాహకులు నిషేధిత జాబితా ప్రకటించక ముందే రెవిన్యూ, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ శాఖల నుంచి ప్రభుత్వ స్థలాల రికార్డులను సేకరించి క్షుణ్ణంగా పరిశీలించి జాబితాలు ఇస్తే ఇన్ని వేలమంది ఈనాడు ఇబ్బందుల పాలు కావాల్సిన అవసరం ఉండేది కాదు. అలా చేయకుండా ప్రభుత్వ స్థలాలు రక్షించాల్సిన పూర్తి బాధ్యత ఎన్వోసీ ల పేరుతో ప్రయివేటు స్థల యజమానులకు అప్పగించి అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదన్నట్టు కళ్ళు అప్పగించి చూస్తున్నారు.ఇలా కాకుండా ప్రజల ఇబ్బందులు తప్పించి ప్రభుత్వ ఆదాయం రావాలంటే ఇంత లోపభూయిష్టంగా పోర్టల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకొని అన్ని సక్రమంగా ఉండి కూడా నిషేధిత జాబితాలోకి వెళ్లిన వేల అప్లికేషన్లకు వెంటనే పీజులు మదింపు చేసి రిబెట్ సౌకర్యం పొందేలా చేయగలగాలి. ఆదాయం రావాలంటే ఇంత లోపభూయిష్టంగా పోర్టల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకొని అన్ని సక్రమంగా ఉండి కూడా నిషేధిత జాబితాలోకి వెళ్లిన వేల అప్లికేషన్లకు వెంటనే పీజులు మదింపు చేసి రిబెట్ సౌకర్యం పొందేలా చేయగలగాలి. అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పాట్లు తప్పుతాయి.

## అయ్యప్ప పూజలో పాల్గొన్న డిప్యూటీ మేయర్





**కుత్బుల్లాపూర్ - మే 27:(నవభూమి ప్రతినిధి )**శ్రీ ధర్మ శాస్త్ర శ్రీనివాస్ నగర్ అయ్యప్పస్వామిదేవాలయద్వితీయవార్షికోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్ .ఈరోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాన్య శ్రీ అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు లాలు స్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలలో శ్రీ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు ఆ అయ్యప్ప స్వామి వారికీ ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ చెక్ పోస్ట్‌ను సందర్శించిన డిసిపి కోటిరెడ్డి






**మేడ్చల్ -మే 27:(నవభూమి ప్రతినిధి):**మేడ్చల్ చెక్ పోస్ట్ ను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసిపి శంకర్ రెడ్డి లు సందర్శించారు. సిబ్బందికి విధులు బాధ్యతలను వివరించారు. విధి నిర్వహణలోఉన్నప్పుడుచేయవలసిన పనులను చేయకూడని పనులను వివరించారు. ఇటీవల శంషాబాద్ లో జరిగిన ప్రమాదం గురించి వివరిస్తూ పెట్రోల్ మొబైల్ యూనిట్లు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై వివరిస్తూ వాటిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి దర్యాప్తుఅధికారులందరికి పలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం అమలులో

# సర్వేయర్ల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- శిక్షణ పొందిన సర్వేయర్లు భూ హద్దులలో రైతులకు న్యాయం చేయాలి
- ల్యాండ్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- టిటిడిసిలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్లల శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 27:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టిటిడిసి భవనంలో సర్వే, ల్యాండ్ రికార్డు శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. భూ భారతి చట్టం, భూ సమస్యలపై సమగ్ర అవగాహన, భూ మ్యాప్, నక్షా, భూ హద్దులు తదితర విషయాలపై స్పష్టంగా సర్వేయర్ల అవసరమని వారి విధుల పై అవగాహన కల్పిస్తు కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్ లు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. సర్వేయర్ల శిక్షణలో ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములు లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి హద్దులను నక్షాల్లో పొందుపరిచిన తరువాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని దీనివల్ల తగాదాలకు చోటు ఉండదని కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగులు ఈ ట్రైనింగ్ పూర్తి చేసి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం నూతన సర్వేయర్లకు శిక్షణ మెటీరియల్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.










# సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయండి

**రామకృష్ణాపూర్–నవభూమి:**పట్టణంలోని స్థానిక సివిరామన్ పాఠశాలలో జూన్ 1న నిర్వహించే సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయాలని పట్టణ సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రాజీవ్ చౌక్, బిజోన్ సెంటర్లో మహసభల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి పార్టీ సీపీఐఅని కొనియాడారు. మూడు సంవత్సరాలకు ఒకసారి మహాసభలను నిర్వహించుకొని నూతన కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు నక్క వెంకటస్వామి, మిట్టపల్లి పౌలు మామిడి గోపి,మాదాస్ శంకర్,పోతర్ల రాములు,కారుకూరి రాయలింగు,బొయపోతుల కొమురయ్య,తోకల రాజన్న,మారపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.